క్లుప్తంగా

ముదిరాజులను విస్మరించడం సరికాదు

కల్వకుర్తిరూరల్: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల టికెట్ల కేటాయింపులో ముదిరాజులను విస్మరించడం సరికాదని ముదిరాజు మహాసభ తాలూకా అధ్యక్షుడు శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు అధికార పార్టీ ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఏ పార్టీ ఎక్కువ సీట్లు కేటాయిస్తే వారికే తమ మద్దతు అని 30 సీట్లు ముదిరాజులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లేష్, అనీల్, సూరి, బీమయ్య, దేవేందర్, రామస్వామి, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ

కల్వకుర్తిరూరల్: మండలంలోని వేపూరు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ప్లేట్లు, వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. మండల వైస్ ఎంపీపీ గోవర్ధన్ తండ్రి లింగయ్య జ్ఞాపకార్థం విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాములమ్మ, సర్పంచ్ మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

చారకొండ: ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలోనే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని చారకొండ సర్పంచ్ గుండె విజేందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం మండల స్థాయి క్రీడా పోటీలు జీహెచ్‌ఎం శంకర్ నాయక్, పీఈటీ అంజయ్య ప్రారంభించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఆథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు.

ఆలయానికి బెంచీల వితరణ



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో పోచమ్మ దేవాలయానికి మిత్రఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బెంచీలను అందజేశారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికొచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండ ఉండేందుకు బెంచీలు అందజేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు నరేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీ

పెద్దకొత్తపల్లి: జాతీయ ఉపాధిహామీ పథకంలో చేసిన పనులను పరిశీలించేందుకు ఆదివారం నుంచి సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో వస్తారు. రైతులు ఉపాధి సిబ్బంది వారికి సహకరించాలని ఎంపీడీఓ కృష్ణయ్య తెలిపారు. 2021 నవంబర్ నుంచి 2023 మార్చి 31 వరకు మండలంలో రూ.6 కోట్లతో చేపట్టిన ఉపాధి పనులను ఈ బృందం సభ్యులు పరిశీలిస్తారు. ఎస్‌ఆర్‌పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 15 మంది ఆర్‌పీలు తనిఖీ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

వనపర్తి రోడ్డును అనుసంధానించాలి

కొల్లాపూర్: మంత్రాలయం నుంచి గద్వాల్, కొత్తకోట మీదుగా వనపర్తి వరకు కొత్తగా జాతీయ రహదారిని నిర్మించేందుకు చేసిన ప్రతిపాదనలకు సవరణలు చేయాలని ఎల్లూరు గ్రామాభ్యుదయ సంస్థ అధ్యక్షుడు బండి వెంకటరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ గణపతిరెడ్డికి శనివారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. కొత్తగా చేసిన ప్రతిపాదనల్లో మంత్రాలయం నుంచి వనపర్తికి కాకుండా, మంత్రాలయం నుంచి వనపర్తి మీదుగా కొల్లాపూర్ వరకు జాతీయ రహదారి నిర్మించాలని కోరారు. కొల్లాపూర్‌లో కొత్తగా నిర్మిస్తున్న 167కే జాతీయ రహదారికి అనుసంధానించాలన్నారు.

బీసీబంధు అన్ని కులాలకు ఇవ్వాలి

పెంట్లవెల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీబంధును అన్ని కులాలకు ఇవ్వాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ అన్నారు. ప్రజలను మభ్యపెట్టకుండా అందరికి న్యాయం జరిగేలా బీసీ బంధు ఇవ్వాలని కోరారు.

పోషకాహారంపై అవగాహన



కల్వకుర్తి టౌన్: కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల, ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అరుణ, పద్మ, రేణుక, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



నాగర్‌కర్నూల్ పట్టణంలో వైఎస్సార్‌కు నివాళి



వెల్దండలో..

వైఎస్సార్ సేవలు మరువలేనివి

కొల్లాపూర్: వైఎస్సార్ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు కొల్లాపూర్‌లో నిర్వహించారు. పట్టణంలోని శ్రీవాణి విద్యానిలయంలో వైఎస్సార్ చిత్రపటానికి ఇందిరాగాంధీ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు రంగినేని జగదీశ్వరుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పండ్లు,బ్రెడ్లు పంచిపెట్టారు. విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాల వేసి, నివాళి అర్పించారు. కార్యక్రమా ల్లో న్యాయవాది మధుసూదన్‌రావు, కాంగ్రెస్ నాయకులు నర్సింహారావు, మేకల నాగరాజు, రహీంపాష, నయూమ్, బాలస్వామి పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడు, శేఖర్ ఉన్నారు.

కందనూలు : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగం శశిదర్‌రెడ్డి, కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలు వేర్వేరుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



కల్వకుర్తిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తాడూరు ఉపసర్పంచ్ బుచ్చయ్య, కాంగ్రెస్ నాయకులు రాములు, మద్దెల చంటి, కృష్ణయ్య, వెంకటయ్య, మంజుపాల్గొన్నారు.

అమ్రాబాద్: వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు మరువలేనివని జెడ్పీటీసీ డాక్టర్ అనురాధ కొనియాడారు. కార్యక్రమంలో హరినారాయణగౌడు, ఖైరత్, నిరంజన్, యాదయ్య పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌రూరల్: స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని శనివారం పట్టణంలో నిర్వహించారు. తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ జిల్లా నాయకులు లక్ష్మయ్య, ఎండీ హుస్సేన్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

లింగాల: మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.

కల్వకుర్తిటౌన్: పట్టణంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి హాజరయ్యారు.

కల్వకుర్తిరూరల్: మార్చాలలో, పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



జిల్లా కేంద్రంలో..



తాడూరులో..



అమ్రాబాద్‌లో..



లింగాలలో..



మార్చాలలో..

17వ రోజు రెండో ఏఎన్‌ఎంల సమ్మె



నాగర్‌కర్నూల్‌రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల మంది 16 ఏళ్లుగా రెండో ఏఎన్‌ఎంలుగా పనిచేస్తున్నారని, వారి సర్వీసును క్రమబద్ధీకరించకపోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో రెండో ఏఎన్‌ఎంలు సుగుణ, కృష్ణవేణి, పరిమిళ, రాజేశ్వరి, కళావతి, జలజ, అనురాధ, జ్యోతి, సుజాత, నిర్మల, శిరీష పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ నిరసన దీక్ష

అమ్రాబాద్: తెలంగాణ ప్రభుత్వ 25 వేలతో మేగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిరసన దీక్ష చేపట్టారు. మేగా డీఎస్సీతో పాటు ప్రమోషన్ల ఖాళీలను చూపించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు రామావత్ సంతోష్, లడ్డుయాదవ్, వినోద్‌నాయక్, ఖాజా, యాదయ్య, బాల్‌నారాయణ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

మన్ననూర్: చెంచు విద్యార్థుల ఉన్నతికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆర్డీటీ సంస్థ అచ్చంపేట ఏరియా టీమ్ లీడర్ రామ్మోహన్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మన్ననూర్‌లోని లింగమయ్య కాలనీలో ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో నియామకం చేసిన ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం అటవీ లోతట్టు ప్రాంతంలోని మల్లాపూర్, రాంపూర్, భౌరాపూర్, మేడిమల్కల చెంచు పెంటల్లో నాలుగు ప్రాంతీయ పాఠశాలలను ఏర్పాటు చేసి అదే వర్గానికి చెందిన ఉపాధ్యాయులను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఓ, సీబీటీలు పాల్గొన్నారు.

జీసీసీ డైరెక్టర్ల ఎంపిక

మన్ననూర్: గిరిజన కోఆపరేటివ్ సంస్థ (జీసీసీ) డైరెక్టర్లను సంస్థ కార్యాలయం ఆవరణలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్నికల అధికారిణి ఇందిరమ్మ తెలిపారు. సంస్థ నిర్వాహణ కోసం అవసరమైన 5 మంది డైరెక్టర్లలో రెండు సీట్లు మహిళలకు కేటాయించగా, మూడు పురుషులకు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రాంచ్ అకౌంటెంట్ జయరాజ్, సాయిబాబు, రమణ, రాములు పాల్గొన్నారు.

గృహలక్ష్మికి 1,331 మంది అర్హులు

లింగాల: మండలంలోని ఆయా గ్రామాల నుంచి గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తైనట్లు ఎంపీడీఓ గీతాంజలి తెలిపారు. మొత్తం 23 గ్రామ పంచాయతీల నుంచి మొత్తం 1,800 దరఖాస్తులు రాగా, వాటిని క్షేత్ర స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పరిశీలించినట్లు ఆమె తెలిపారు. నిబంధనల ప్రకారం 1,331 మందిని అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. అర్హుల జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచినట్లు ఎంపీడీఓ తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తులు

వెల్దండ: వాహనదారులందరు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం వెల్దండ బస్‌స్టాండ్ ఆవరణలో యువతీ యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించేందుకు దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి 1100 మంది డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రశ్రీను ముదిరాజ్, రషీద్, రామచంద్రయ్య, లాలునాయక్, ఉపేందర్, తరుణ్‌స్వామి, కొండల్‌యాదవ్ ఉన్నారు.

తహసీల్దార్ లేక నిలిచిన రిజిస్ట్రేషన్లు

లింగాల: ఒకే సమయంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ బదిలీ కావడంతో కార్యాలయంలో భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు నిచిపోయాయి. దీంతో కొనుగోలు చేసిన వారు, అమ్మిన వారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. 15 రోజుల క్రితం మునిరొద్దీన్ బదిలీ కాగా, ఆయన స్థానంలో సీసీ కుంట నుంచి జమీల్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు డిజిటల్ సంతకం స్కాన్ కాక పోవడంతో ఎలాంటి పనులు కావడంలేదు. 10 రోజుల వ్యవధిలోనే ఆయన కూడా పెంట్లవెల్లి మండలానికి బదిలీ అయ్యాడు. మరో తహసీల్దార్ ఇక్కడకు రాలేదు. డీటీ కూడా బదిలీ కాగా ఆ స్థానంలో కొత్తగా వచ్చిన డీటీ రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో విధులకు దూరంగా ఉన్నాడు. దీంతో కార్యాలయంలో రెవెన్యూకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నాయి. స్లాట్ బుక్ చేసుకున్న వారు తహసీల్దార్ రాక కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపు 50 రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. కలెక్టర్ స్పందించి నూతన తహసీల్దార్‌ను నియమించి ఇబ్బందులు తొలగించాలని మండల రైతులు కోరుతున్నారు.

కేఎల్ఐ ఘనత ‘నాగం’దే..

కందనూలు : జిల్లాను పచ్చని మాగాణి చేస్తున్న కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కేఎల్ఐ)కు శంకుస్థాపన చేయించడమే కాక, ప్రాజెక్టును పూర్తి చేయించిన ఘనత మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డిదే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగం శశిధర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో కేఎల్ఐ ప్రాజెక్టుకు నాగం జనార్దన్‌రెడ్డి కృషి చేశాడన్నారు. నేడు తామే పూర్తి చేసినట్లు బీఆర్‌ఎస్ లీడర్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బాలగౌడ్, నాయకులు పాండు,లక్ష్మయ్య, నారాయణ గౌడ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

చారకొండ: మండల కేంద్రంలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో మసీదు, కేజీబీవీ ప్రహరీ నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు అదేశించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్, యాదయ్య గౌడ్, నరేందర్‌రెడ్డి, గుండె శ్రీను ఉన్నారు.

ఆర్టీసీ డిపోలో సంబురాలు



సంబురాలు చేసుకుంటున్న ఆర్టీసీ ఉద్యోగులు

కందనూలు : రాఖీ పండుగ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో రాఖీ ఆదాయ సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ దేవరాజ్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా డిపోకు రూ.16లక్షల టార్గెట్ ఇవ్వగా, అంచనాలను మించి రూ.19.71 లక్షల ఆదాయం సాధించిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ బాలసరస్వతి, ట్రాఫిక్ ఇన్‌చార్జ్ బాల్‌రెడ్డి, డిపోలోని కంట్రోలర్లు, గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు నమోదును సద్వినియోగం చేసుకోవాలి

కల్వకుర్తి: ఓటు హక్కు కలిగి ప్రతి ఒక్కరు రాబోయే ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ శ్రీను కోరారు. శనివారం పట్టణంలోని కృష్ణవేణి కళాశాలలో అవగాహన కల్పించారు.

ఊర్కొండ: 18ఏళ్లు నిండిన యువతీ, యువలకు ఓటు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ చెన్న కిష్టన్న తెలిపారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ మహమ్మూద్‌అలీ, ఆర్ఐ గోపాలకృష్ణలు అన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రం, పలు గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ జమీల్, ఎస్ఐ సురేష్‌లు పరిశీలించారు. బూత్‌ల్లో సమస్యలు, గదులు ఇబ్బందులుంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు పంపిస్తామన్నారు.



ఇంద్రకల్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్ఐ

మండలంలోని పలు గ్రామాల అంగన్‌వాడీలకు కిట్లను తహసీల్దార్ పంపిణీ చేశారు.

కోడేరు: మండల కేంద్రం, ఎత్తం తదితర గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి శనివారం పరిశీలించారు.

పాడి రైతుల ధర్నా



మాట్లాడుతున్న శ్రీనివాస్

కల్వకుర్తిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు బకాయిపడ్డ 40 నెలల ప్రోత్సాహక నిధులను వెంటనే విడుదల చేయాలని పాడి రైతులు డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. పట్టణంలోని పాలశీతలీకరణ కేంద్రం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి రైతుల సంఘం అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వం లీటర్‌కు రూ.4ల ప్రోత్సాహకం విజయడెయిరీలో పాలుపోసే ప్రతి రైతుకు ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో అధిక సంఖ్యలో విజయ డెయిరీకి పాలు పోస్తున్నారని చెప్పారు. నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. కల్వకుర్తి ప్రాంతంలోని రైతులకు దాదాపు రూ.40 కోట్ల ప్రోత్సాహక నిధులు రావాల్సి ఉందన్నారు. అనంతరం వినతిపత్రాన్ని ఆర్డీఓ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పాడి రైతులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, శేఖర్‌రెడ్డి, వెల్దండ, కల్వకుర్తి, వంగూరు, ఊరుకొండ, చారకొండ తదితర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో పాడిరైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



అచ్చంపేట మండలం పులిజాలలో ఎద్దుల బండిపై వస్తున్న డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ, నాయకులు

- డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట రూరల్: ముచ్చటగా మూడోసారి రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని పులిజాలలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణను ఇచ్చిన పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, పేదల బతుకులు బాగు పడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి, మధుకర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

నేడు తాలూకా స్థాయి చెస్ టోర్నమెంట్

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో విస్‌డమ్ పాఠశాలలో ఆదివారం నుంచి తాలూకా స్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రమేష్, మల్లేష్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 15లో క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా కేసీగుప్తా జయంతి

కల్వకుర్తిరూరల్: వాసవిక్లబ్ ఇంటర్‌నేషనల్ వ్యవస్థాపకుడు కల్వకుంట్ల చంద్రసేన్‌గుప్తా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. క్లబ్ ఇంటర్‌నేషనల్ సీనియర్ ఉపాధ్యక్షుడు రమేష్‌బాబు, జగదీశ్వర్, లింగం, గోపాల్, హరికృష్ణలను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శ్రీను, కార్యదర్శి ఆంజనేయులు, రమేష్, సత్యనారాయణ, విజయ్‌కుమార్, శ్రీధర్, కృష్ణయ్య, శ్రీలక్ష్మి, రఘు, శోభన్‌బాబు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి



తెలకపల్లి: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయుడు బాలస్వామి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మండలస్థాయి ఆటల పోటీలు రెండో రోజు ముగిశాయి. సందర్భంగా హెచ్‌ఎం బాలస్వామి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ లక్ష్మణ్, పీఈటీలు వెంకటేష్, శ్రీనివాసులు, భాస్కర్, బాలయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

వెల్దండ: వ్యక్తిపై దాడి చేయడంతో కేసు నమోదు చేసిన ఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొట్ర గ్రామానికి చెందిన దేశమోని నరేష్‌పై అతని అన్న యాదగిరి మద్యం మత్తులో దాడి చేశాడు. దీంతో అతని భార్య లావణ్య యాదగిరిపై ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

స్వర్ణకారులకు చేయూతనివ్వాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రస్తుత టెక్నాలజీతో రెడిమెంట్ నగలు మార్కెట్‌లోకి వచ్చి స్వర్ణకారులకు ఉపాధి లేకుండా పోయిందని, స్వర్ణకారులకు చేయూతనందించాలని శనివారం తెలంగాణ రాష్ట్ర స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వింజమూరి రాఘవాచారి, గొట్టిముక్కుల చంద్రశేఖర్‌లు మాట్లాడారు.

కల్వకుర్తిరూరల్: స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని శనివారం స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఆత్మహత్యలు చేసుకున్న స్వర్ణకారుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని కోరారు. బిక్షపతి, శంకర్, రమేష్ బాబు, కళ్యాణ్, మురళి పాల్గొన్నారు.

డబ్ల్యూటీఐటీసీ ఆర్గనైజేషన్ సహాయ కార్యదర్శిగా రమేష్

కందనూలు: ఐటీ రంగంలో విశిష్ట సామర్థ్యాన్ని, సేవా భావాన్ని గుర్తించే డబ్ల్యూటీఐటీసీ ఆర్గనైజేషన్‌కు సహాయ కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన రమేష్ ఎన్నుకున్నారు. ఐటీ రంగంలో ఆయన చేస్తున్న కృషికి ఇటీవల 33 దేశాల ప్రతినిధుల సమక్షంలో బెస్ట్ టెక్ ఇన్సిట్యూట్ ఎక్సలెన్సీ అవార్డు కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతర శ్రమ, సామర్థ్యం ఉంటే సులభంగా ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చన్నారు. ఇప్పటికే ఈ రంగంలో సుమారు 2వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సంస్థ సహకారంతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలను కల్పిస్తానని ఆయన తెలిపారు.

కోడేరు తహసీల్దార్‌గా సైదులు

కోడేరు: కోడేరు మండల తహసీల్దార్‌గా జీ సైదులు శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ మల్లికార్జున్‌రావు మహబూబ్ నగర్ జిల్లా నవాబ్‌పేట మండలానికి బదిలీపై వెళ్లారు. సైదులు నల్గొండ జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. మండలంలో భూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహసీల్దార్ తెలిపారు.

బీసీల సింహగర్జన సభ విజయవంతం చేయాలి

కల్వకుర్తి: బీసీలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలంటే రాజ్యాధికారమే లక్ష్యమని బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షుడు నాగేష్‌గౌడ్ అన్నారు. ఈ నెల 10న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ గ్రౌండ్‌లో నిర్వహించే సింహగర్జన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో దుర్గయ్యగౌడ్, మహేష్‌యాదవ్, భానుచందర్, పాండుగౌడ్, శివ, శ్రీశైలంయాదవ్ ఉన్నారు.

వృద్ధులకు పండ్ల పంపిణీ

కల్వకుర్తి టౌన్: కల్వకుర్తి పట్టణంలో వృద్ధాశ్రమంలో శనివారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్‌కట్ చేసి అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవియాదవ్, అశ్వంత్, నితీష్‌కుమార్, సాయి, చందు, నవీన్, మురళి, గౌస్, రాకేష్, మల్లేష్, ప్రేమసాగర్, అనిల్, ప్రశాంత్, శేఖర్ ఉన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు



అచ్చంపేట రూరల్: ఓటరు జాబితాలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసే సిబ్బందిపై చర్యలు తప్పవని అచ్చంపేట ఆర్డీఓ గోపిరాం హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎలాంటి తప్పులు లేని జాబితాను సిద్ధం చేయాలని కోరారు.

సదరం క్యాంపు కోసం స్లాట్ బుక్ చేసుకోండి

లింగాల: అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ పొందుటకు వైద్య పరీక్షలకు ఈ నెల 4న ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీఓ గీతాంజలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో ఈ నెల 12, 14, 21, 26 తేదీలలో శారీరక వికలాంగులకు, 11న వినికిడి లోపం ఉన్న వారికి, 22న కంటి చూపు లోపం ఉన్న వారికి, 11వ తేదీన మానసిక వికలాంగులకు సదరం క్యాంపులు ఉంటాయని ఆమె తెలిపారు.